
రహస్య
...లాస్ట్ ఫస్ట్‌నైట్
విజయార్కె

# లాస్ట్ ఫస్ట్ నైట్

## విపుల మాసపత్రిక (ఫిబ్రవరి 2018)

**ఎదురుగా నిలబడి వున్న అయిదుగున్నర అడుగుల అనాచ్చాదిత ప్రకృతికాంత వంక విభ్రాంతిగా చూస్తూ "ఇది తన భ్రాంతి కాదు కదా"అనుకున్నాడతను.**

తన ముందు మోకరిల్లిన అయిదడుగుల తొమ్మిదంగుళాల గ్రీకువీరుడిలాంటి తన పురుషుడిని చూసి "ఇన్నాళ్లు తను కోల్పోయిందేమిటో అర్థమైంది"ఆమెకు .

ఆ చివరి మొదటిరాత్రి ..మొదలైన తొలి సంగమానికి ...తెల్లవారితే తెల్లవారబోతోన్న వారి వైవాహిక జీవితమే సాక్షి...?

డియర్ లాస్ట్ ఫస్ట్ నైట్ ...గుడ్ నైట్

***

మూడువందల అరవై అయిదురోజులు మౌనంగా,దూరంగా,వున్న సన్నజాజులు చాలాకాలం తర్వాత ఆమె జడలో కొలువుతీరాయి.

ఏడేళ్లక్రితంనాటి శోభనపు తెల్లచీర ఆమె పసిమిఛాయ ముందు వెలవెలబోతూ,మా మధ్య నీ అవసరం కొద్దిసేపే సుమా...అన్నట్టు చూస్తోంది.

పడగ్గదిలోని అద్దం ఆమె ప్రతిబింబాన్ని ,ఆమె అపురూప సౌందర్యాన్ని తనలో చూపిస్తూ తను మగాడిగా పుట్టి ఉంటే బావుండు...అనుకుంటున్నట్టు వుంది.

ఆమె సత్య ...

పెళ్ళై రెండేళ్లు కావస్తోన్నా చెక్కుచెదరని అందానికి తనే ఒక నమూనా ..

అతనుగదిలోకి అడుగుపెట్టాడు.

ఆ గదిలోకి,ఆమె మదిలోకి సంవత్సరకాలం తర్వాత అడుగుపెడుతున్నాడు

పాలసముద్రంలో పాలను తస్కరించి,పచ్చికబయళ్లలో వెన్నను చిలికి ,వెన్న మీగడలతో శిల్పంగా మలిచి...ప్రకృతి అందానికి ధీటుగా ప్రాణం పోసి భూమ్మీదికి జారవిడిచి అతిలోక సౌందర్యంలా వుంది...తన సత్య...ఇది సత్యం....

బహుశా భార్యను గొప్పగా ప్రేమించే ప్రతీభర్తకు భార్య ఇలానే కనిపిస్తుందేమో...?అనిపిస్తుందేమో...?

(క్రైమ్ కథ )

# రహస్యం

***అర్థరాత్రి***

***మిడ్ నైట్ @ 12***

***ఆకాశానికి భూమికి మధ్య వేలాడే అద్భుతకట్టడంలా నగరవాతావరణానికి దూరంగా వున్న సెవెన్ విల్లా ప్రపంచంలోని ఏడు వింతలను తలదన్నే లా కనిపిస్తోంది.మొన్న మొన్నటి వరకూ కళాకాంతులతో ఒకనాటి వైభవానికి గుర్తుగా, నిలిచినా సెవెన్ విల్లా ఇప్పుడు ఒక ప్రశ్నార్థకంగా నిలిచింది.?***

వందల ఎకరాల్లో విస్తరించి వున్న ఆ ప్రాంతం నడిబొడ్డున వున్న సెవెన్ విల్లా ప్రత్యేకతలు వింటే ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవుతాయి.

కొన్ని దశాబ్దాలకు పూర్వమే నిర్మించిన ఆ విల్లాలో రాజా స్వరణేంద్రభూపతి రాచరికానికి నిలువెత్తు సంతకం.

అలాంటి రాజవంశానికి సంబంధించిన రాజా స్వరణేంద్రభూపతి అనుమానాస్పదరీతిలో మరణించాడు.రివాల్వర్ తో ఆత్మహత్య చేసుకున్నాడన్న వాదనకు సరైన అన్వేషణలో వున్నారు పోలీసులు.

కాదు అతని మీద విషప్రయోగం జరిగిందని రాజా స్వరణేంద్రభూపతి బంధువులు ఆరోపిస్తున్నారు.

రాజా స్వరణేంద్రభూపతి కి పెళ్లికాకపోవడం వారసులు ఎవరూ లేకపోవడం వల్ల ఇప్పుడు ఆ విల్లా హక్కుదారులు లేక వెలవెల పోతుంది.అందులోని విలువైన వస్తువులు కోట్లాది డబ్బు అదృశ్యమవుతుంది...ఆ విల్లాలో పనిచేసిన వారు శవాలవుతున్నారు.

ఇప్పుడా విల్లాలోకి ఒక అపరిచితుడు ప్రవేశించాడు.

***

తలెత్తి చూసినా కనిపించనంత ఎత్తులో వున్న సెవెన్ విల్లా వైపు చూసి వీపుకు వేలాడుతోన్న ఎయిర్ బాగ్ ను తీసాడు...జిప్ ఓపెన్ చేసాడు..అందులో నుంచి ఓ ప్రాణి కదులుతూ బయటకు వచ్చింది..ఒళ్ళు గగుర్పొడిచేలా...

అది ఉడుము....దాన్ని చాలా క్యాజువల్ గా చేతుల్లోకి తీసుకున్నాడు...దానికి ఒక వైరులాంటి తాడు చుట్టబడి వుంది. రెండు చేతులతో గిరగిరా తిప్పుతూ బలమంతా చేతుల్లోకి తెచ్చుకుని పైకి విసిరాడు.ఆ ఉడుం తన ఉడుంపట్టును చూపించింది.ఆ తాడును గట్టిగా లాగి చూసాడు.ఉడుంపట్టు ఎలా ఉంటుందో అనుభవంలోకి వచ్చింది.ఆ తాడు సాయంతో పైకి ఎక్కుతున్నాడు.ఎక్కడ మృత్యువు ఏ రూపంలో ఉన్నదో తెలియని పరిస్థితి.సరిగా మూడురోజుల ముందే ఆ విల్లా వాచ్ మేన్ హత్యకు గురయ్యాడు ,బ్రతుకుతెరువు కోసం నేపాల్ నుంచి వచ్చిన అతడిని కొందరు హత్య చేసారు.

ఆ వీళ్ళలో వున్న సొత్తును దోచుకోవడానికి వచ్చిన దోపిడీదొంగల పనే...అని పోలీస్ ల అనుమానం.ఆ విల్లా ను పోలీస్ లు సీజ్ చేసారు.పరిసర ప్రాంతంలో గస్తీ పెంచారు.స్వరణేంద్రభూపతి కి వున్న పేరు ప్రతిష్టల రీత్యా ఈ కేసును సవాలుగా తీసుకుంది ప్రభుత్వం

స్వరణేంద్రభూపతి ఉంటే పరిసర ప్రాంతంలో సందడే.ఎప్పుడూ వెంట వుండే బౌన్సర్లు...వందిమాగధులు అనుయాయులు రాజకీయ ప్రముఖులు వ్యాపారవేత్తలు...అతని చుట్టూ వుండే కోటరీ..ఒక వ్యక్తి మరణంతో బోసిపోయింది.

ఒక వ్యక్తి మరణం ఎంత భయానకమైన నిశ్శబ్దంలోకి నెట్టివేస్తుందో ఈ సంఘటన తెలియజేస్తుంది.

***

అపరిచితుడు విల్లా పై భాగానికి చేరుకున్నాడు.తాను ఎంతటి సాహసానికి ఒడికడుతున్నాడో తెలుసు.

గెలుపు సాధించాలంటే యుద్ధం చేయకతప్పదు.విల్లా పై అంతస్తు నుంచి లోపలి ప్రవేశించాడు.ఆ విల్లాకు సంబంధించిన బ్లూ ప్రింట్ అతని దగ్గర వుంది.అతని జేబులో శక్తివంతమైన టార్చిలైట్ వుంది. స్వరణేంద్రభూపతి మరణించాక ముందు జాగ్రత్తగా ఆ విల్లా ఎలక్ట్రిసిటీ ని కట్ చేసింది పోలీస్ శాఖ.

ఆ అపరిచితుడు...అక్కడి నుంచి రాజా స్వరణేంద్రభూపతి పడగ్గడికి వెళ్ళాడు..ఆ పడగ్గదే లక్షల విలువ చేసే ఫర్నిచర్ తో నిండి వుంది.ఎక్కడ చూసినా ఖరీదైన సామగ్రి....విశాలమైన మంచం.జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్న మంచం.

ఆ పడగ్గదిలో క్రైమ్ సీన్ ...ఈజీ చైర్ లో కూచోని రివాల్వర్ తో కాల్చుకున్నట్టు విల్లా కేర్ టేకర్ చెప్పాడు.రాజా స్వరణేంద్రభూపతి పడగ్గది నుంచి రివాల్వర్ పేలిన శబ్దం విన్నట్టు చెప్పాడు.

ఆ గదిని నిశితంగా పరిశీలిస్తూ మిర్రర్ వైపు చూసాడు.ఒకేసారి ఏడు ప్రతిబింబాలు కనిపించే ఆ మిర్రర్ లో ఎనిమిదవ ప్రతిబింబం కనిపించినట్టు అనిపించి ఉలిక్కిపడి చూసాడు.అక్కడ ఎవరో తచ్చాడుతున్నట్టు అనిపించింది.అక్కడి నుంచి ఆ విల్లాలో వున్న గదులను వరుసగా చూస్తూ వెళ్ళాడు.

సరిగ్గా ముప్పై నిమిషాల తర్వాత ఆ అపరిచితుడు ఆ విల్లాలో నుంచి బయటకు వచ్చాడు.ఉడుమును ఆ పరిసరప్రాంతంలో వదిలేసాడు.

విల్లాను దాటి వెళ్తుండగానే అతని తలమీద బలమైన దెబ్బ పడింది.అలానే నేలమీద కూలబడిపోయాడు.

***

ముఖ్యమైన పోలీస్ అధికారులు ఆ హాలులో సమావేశమయ్యారు.ఆ హాలులో వారికి ఎదురుగా సెవెన్ విల్లా కేర్ టేకర్ వున్నాడు.అతను భయంతో వణికిపోతున్నాడు.

"విల్లాకు కాపలాగా వాచ్ మేన్ చనిపోయిన కేసులో దోపిడీదొంగల్లో ఒకడి ఆచూకీ దొరికింది.పలు దోపిడీ కేసుల్లో ప్రధాన నిందితుడు.అతని పేరు వడియప్ప...పోలీసులు ఈ విషయాన్నీ మీడియా కు చెప్పి మిగితా నిందితులను త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Rahasyam+Last+First+Night**

* * *